# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 13 నవంబర్ 2025 | ■ 10 పేజీలు




## ఆకస్మికంగా ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



# ప్రతీ రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించాలి

■ ఆర్థిక పరిస్థితులను బట్టి అభివృద్ధికి నిధులు ■ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య ■ ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం

రాజ్యాంగ సవరణలకు అనగుణంగా రాష్ట ఫైనాన్స్ కమిషన్ పని చేస్తుందని, జిల్లా వారీగా వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకుంటూ అభివృద్ధికి నిధులు ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్, డీపీఓ, మున్సిపల్ నుంచి వస్తున్న ఆర్థిక సౌకర్యాలను అధికారులు కమిషన్ చైర్మెన్‌తో పాటు కమిషన్ కార్యదర్శి కాత్యయని దేవి, సభ్యులు ఎం.రమేష్ ముందుంచారు. సమావేశానికి కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షత వహించారు. జిల్లా రిపోర్టును అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్ రాజయ్య మాట్లాడుతూ ఆర్థిక వనరులను పెంచుకోవాలని అధికారులకు సూచించారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికి కమిషన్ జిల్లాల్లో పర్యటిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్‌లో ఉమ్మడి జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని సవరించి ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేశారని, దానికి అనుగుణంగా కమిషన్ పని చేస్తుందన్నారు. నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రామపంచాయతీల గురించి తెలుసుకుంటు వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాల వారీగా ఆర్థిక వనరుల ద్వారా సమకురుతున్న నిధుల గురించి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలో చర్చించి నివేదికను ప్రభుత్వానికి అందిస్తామన్నారు.



# విద్యారంగానికి పెద్దపీట

■ రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం
■ మత్స్యకారుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ
■ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది
■ కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చెన్నూర్ మండలం శివలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. మత్స్యకార సంఘాలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. భీమారం మండలం గొల్లవాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేశారు. మత్స్యకారుల అభివృద్ధికి వంద శాతం రాయితీపై ఉచితంగా చేప పిల్లలను అందజేస్తుందన్నారు.





# ప్రభాత సమాచారం ఎడిటర్‌కు సన్మానం

ఉట్నూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)

విద్యా దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ చేత సన్మానం అందుకొన్న సీనియర్ జర్నలిస్ట్ ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక ఎడిటర్ సయ్యద్ కరీం కు మిత్రులు అభిమానులు అభినదించారు. శాలువలు కప్పి సన్మానించారు.స్వీట్లు తినిపించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఎఖ్బాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎఆర్ఎస్ విద్యా సంస్థల ప్రిన్సిపల్ అహ్మద్ అజీమోద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ నిసార్ శాలువా కప్పి సన్మానించారు. కాగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దాసండ్ల ప్రభాకర్, దళితరత్న అరకిల్ల అశోక్, కాంగ్రెస్ నాయకుడు అన్సర్ అలీ జర్నలిస్ట్ సయ్యద్ కరీంను శాలువతో సన్మానించారు. అనేక మంది అభిమానులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఘర్షణ



వివరాలు 10లో

## గిరిజన విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

గిరిజన విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురం భీం క్రీడా ప్రాంగణంలో గిరిజన విద్యార్థులకు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు.



# విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద







**జైపూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని, ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. విద్య ఎంతో శక్తివంతమైనదని, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తు బంగారుమయమవుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు సహాయంగా నిలవాలని, విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని తెలిపారు. సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, తద్వారా ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణతో మంచి నైపుణ్యం పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం 51 వేల మంది ఉపాధ్యాయులను నియమించినది తెలిపారు. పాఠశాలలలో అవసరమైన ఫర్నిచర్, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని, రామకృష్ణాపూర్ లోని గురుకుల పాఠశాలలో 30 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు 15 రోజులలో ప్రతిపాదనలు అందించాలని, విద్యార్థులకు చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యలో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు ఇతర సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన జూనియర్ కళాశాల అదనపు గదులలో తరగతి గదులు, పరిపాలనా విభాగం, ల్యాబ్ ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 6 వేల నుండి 7 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, కోటపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాలలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, చెన్నూర్ బాలికల ఆశ్రమ పాఠశాల లలో పనులు జరుగుతున్నాయని, జైపూర్ లోని ఎస్. సి. సంక్షేమ వసతి గృహం కొరకు సి.ఎస్.ఆర్. నిధులు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు వారు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్య అభ్యసించి ఎంబిబిఎస్. సీటు సాధించడం అభినందనీయమని, ఈ విషయాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునేందుకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పులి దాడిలో ఆవు మృతి

**సిరికొండ, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

పెద్ద పులి దాడిలో ఆవు మృతి చెందిన ఘటన సిరికొండ మండలం సాత్ మెరి గ్రామ సమీపంలో కలకలం రేపింది. స్థానిక గ్రామస్థుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోనీ సాత్ మోరీ గ్రామానికి చెందిన మెస్రం బొజ్జుకు చెందిన ఆవు ను బుధవారం తెల్లవారుజామున పెద్ద పులి దాడి చేసి హతమార్చినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారుల బృందం సంఘటన స్థలానికి చేరుకుని పులి అడుగు జాడలను పరిశీలించారు. ముందుగా దర్యాప్తులో చిరుత పులి దాడి చేసిందని నిర్ధారణ చేశారు. అనంతరం సుదీర్ఘంగా పరీక్షలు చేసి చిరుత పులి కాదు.. పెద్ద పులి దాడి చేసిందని నిర్ధారించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి నాగవత్ స్వామి మాట్లాడుతూ గ్రామ పరిసర ప్రాంతాల్లో పులి అడుగుజాడలు కనబడడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి కదలికలను గమనించేందుకు ప్రత్యేక బృందాలు కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఏస్ఎస్ఓ చంద్రారెడ్డి బీట్ ఆఫీసర్‌లు సంతోష్, భీంజి నాయక్, బేస్ క్యాంప్ సిబ్బంది జుగదిరావు, మారుతి ఉన్నారు.



# పాఠశాలల్లో సమగ్ర సదుపాయాలే విద్యా ప్రమాణాల పెరుగుదలకు పునాది

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, తలమడుగు, తాంసి, ఉట్నూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాల పురోగతిపై కలెక్టర్ రెండవ దశ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి పాఠశాలల్లో సమగ్ర మౌలిక సదుపాయాలు తప్పనిసరి అన్నారు. పాఠశాలల్లో సమగ్ర సదుపాయాలు ఉంటేనే విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి. ఇప్పటికే అనేక పనులకు నిధులు విడుదలైనందున అధికారులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్య, ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే నిర్ణీత గడువులో లక్ష్యాలు చేరుకోవచ్చని అన్నారు. అలాగే, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, మిషన్ భగీరథ కనెక్షన్లు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, తరగతి గదుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక సౌకర్యాలపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించి, పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యను బట్టి మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, ఒక యూనిట్‌కు 2 లక్షల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందన్నారు. యుడైస్ పోర్టల్‌లో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నవీకరణ చేయాలన్నారు. ఈజీఎస్ నిధుల ద్వారా చేపట్టే పనులకు త్వరగానే డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఏంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, పాల్గొన్నారు.

# నానో యూరియాతో అధిక దిగుబడులు

**లక్ష్మణచాంద, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

రైతులు నానో యూరియా వాడితే భూసారం పెరిగి అధిక దిగుబడులు వస్తాయని ఆత్మ చైర్మన్ రామ్ రెడ్డి అన్నారు. లక్ష్మణచాంద మండల కేంద్రంలో బుధవారం నానో యూరియా, డీఏపీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి రైతు వేదిక వరకు సాగింది. అనంతరం రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. బస్తాల యూరియా, డీఏపీ వాడకాన్ని తగ్గించి ఈ నానో యూరియా, డీఏపీ వాడితే భూసారం మరింత పటిష్టమవుతుందని తెలిపారు. రైతులు వేసే పంటలు అధిక దిగుబడులు పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శీను, వ్యవసాయ సంచాలకుడు విద్యాసాగర్, ఏవో వసంతరావు. ఏఈవోలు పవిత్ర, సుస్మిత, మౌనిక, ఇఫ్కో సేల్స్ ఆఫీసర్ వికాస్, లక్ష్మణచాంద మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి. నాయకులు వోడ్నాల రాజేశ్వర్, ప్రతాప్ రెడ్డి, చిన్నయ్య పాల్గొన్నారు.



### మార్కెట్ యార్డులో రైతులకు

# మధ్యాహ్న భోజనం

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

రైతులు తాము పండించిన పంటలను అమ్ముకునేందుకు జిల్లా మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతుల కోసం మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో 10 రూపాయలకే భోజనాన్ని అందించే కార్యక్రమాన్ని ఈ నెల 13 నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించాలి

### ఆర్థిక పరిస్థితులను బట్టి అభివృద్ధికి నిధులు
### రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం ద్వారానే గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కమిషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం అత్యవసరమని తెలిపారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించబడాలని పేర్కొన్నారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ, అటవీ, చిన్నతరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం వంటి రంగాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాదులని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో, సమగ్ర ప్రణాళికతో పనిచేస్తే స్థిరమైన గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని పంచాయతీల ఆదాయం, వ్యయాల స్థితి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం, పేదరిక నిర్మూలన, గ్రామీణ గృహనిర్మాణం, విద్యుత్, తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై



ఆయా జిల్లాల కలెక్టర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవిలను అధికారులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఫైజాన్ అహ్మద్, దీపక్ తివారి, ఆర్డీఓ స్రవంతి, పంచాయతీ రాజ్, శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








## రైతులు దళారులను నమ్మి మోసపోకండి

### రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది
### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**చెన్నూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం శివలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పత్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ఉత్పత్తులను కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం తేమ శాతం, ఇతర ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. పత్తి క్వింటాలుకు 8 వేల 100 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పోలీస్ వెలుగనిద్దాం.. దాంపత్య జీవితం

**నిర్మల్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరోసా సెంటర్‌లో వివిధ కారణాల వల్ల విడిపోయిన దంపతులను తిరిగి కలిపేందుకు 'వెలుగనిద్దాం దాంపత్య జీవితం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీవాణి హాజరై మనస్పర్ధల వల్ల విడిపోయిన దంపతులను అభినందించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల విడిపోయిన దంపతుల కుటుంబాలు తిరిగి ఒకటి కావడం అభినందనీయమన్నారు. చిన్న చిన్న మనస్పర్థల వల్ల ఇద్దరు దంపతుల మధ్య ఏర్పడిన గొడవలను కౌన్సిల్ ద్వారా పరిష్కరించి వారిని కలిపేందుకు పోలీస్ శాఖ భరోసా సెంటర్‌ను ఏర్పాటు చేసి 110 జంటలను ఇప్పటివరకు తిరిగి కలపడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. భరోసా సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో షీటీం ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ నూతన కార్యవర్గం

**లక్షెట్టిపేట, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పిడిఎస్‌యు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మణికంఠ, ప్రధాన కార్యదర్శిగా శివరాం, సహాయ కార్యదర్శిగా జె.రోహిత్, కోశాధికారిగా ఎమ్.సాయి సాగర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సికిందర్, కార్తీక్ పాల్గొన్నారు.

## బెజ్జూర్ ఎంపిఓగా శ్రీనివాస్

**బెజ్జూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల పంచాయతీ అధికారిగా గాజుల శ్రీనివాస్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ టు ఫలితాల్లో ఎంపిఓగా ప్రభుత్వ ఉద్యోగం సాధించి మొదటి పోస్టింగ్ బెజ్జూర్ మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనను కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.



## నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల కోసం అవసరమైన మీసేవ ధ్రువపత్రాలు (నివాసం, ఆదాయం, ఈడబ్ల్యూఎస్, ఈబీసీ, ఓబీసీ, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, జననం/మరణం లేట్ రిజిస్ట్రేషన్ మొదలైనవి) పొందడానికి ఇకపై నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నోటరైజ్డ్ అఫిడవిట్ అడగడం వలన పేద ప్రజలకు అదనపు ధన వ్యయం, సమయ నష్టం జరుగుతున్నదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడంతో, ఇకపై అలాంటి అఫిడవిట్‌లు లేదా గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ సమర్పించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ఇవి లేని పక్షంలో సెల్ఫ్ అఫిడవిట్ జతపరిచినచో తహసీల్దార్‌లు సర్టిఫికేట్‌లను త్వరితగతిన ధృవీకరించి జారీ చేయాలని



ఆదేశించడం జరిగిందని తెలిపారు. అయితే, ఈ సడలింపును దుర్వినియోగం చేసి తప్పుడు పత్రాలు సమర్పించే వారిపై సంబంధిత సర్టిఫికేట్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వివరాల కోసం జిల్లా మేనేజర్ రవి (ఫోన్: 9989201470)ని సంప్రదించాలని సూచించారు. అయితే ఈ మినహాయింపు కుల ధ్రువీకరణ పత్రాలకు వర్తించదని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలన్నారు.




# అటవీ అధికారుల అత్యుత్సాహం

**లక్షెట్టిపేటలో మరోసారి ఉద్రిక్తత**

**లక్షెట్టిపేట, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

గత కొంతకాలంగా తమపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీలు బుధవారం ర్యాలీ చేపట్టగా అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆదివాసీలు ఆరోపించారు. మనుగడ కోసం పోరాటంలో భాగంగా తమ భూ పోరాటంలో పెట్టిన కేసులను ఎత్తి వేయాలని పలువురు అధికారులకు వినతి పత్రం ఇస్తామని వస్తే అధికారులు అన్యాయంగా తమను అరెస్ట్ చేసి కోర్ట్‌లో ప్రవేశ పెట్టనున్నట్లు తెలియడంతో ఫారెస్ట్ ఆఫీస్ నుంచి బయటకు వచ్చి మీడియాకు వివరాలు తెలిపారు.

**ఆదివాసీలను పక్క దారి పట్టించిన అధికారులు..**

తమ సమస్యలను పరిష్కారించాలని అధికారులకు విన్నవించుకుందామని వెళితే దండేపల్లి తహసీల్దార్ తమ వినతి పత్రం తీసుకోలేదని, అక్కడి నుంచి తాళ్ళ పేట్ రేంజ్‌కు వెళితే అక్కడి అధికారులు కూడా పట్టించుకోలేదని వాపోయారు. అంతేకాకుండా సంబంధిత అధికారులు లక్షెట్టిపేటలో ఉన్నారని తెలపడంతో ఇక్కడికి వచ్చినట్లు వివరించారు. కానీ అటవీ శాఖ అధికారులు మాత్రం కేసులను ఎత్తి వేయాలనే విన్నపాన్ని పక్కన పెట్టి ఇదే అదునుగా తమను అరెస్ట్ చేసి కోర్ట్‌కు తరలించనున్నట్లు అర్థం కావడంతో అటవీ శాఖ కార్యాలయం నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు.

**తీవ్ర ప్రతి ఘటన....**

ఆదివాసీలకు జిల్లా కలెక్టర్, అటవీ, పోలీస్ శాఖల ఉన్నతాధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేసులను ఎత్తి వేయాలని దండేపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఆదివాసీలు ర్యాలీ తీసే క్రమంలో అటవీ శాఖ అధికారులకు, ఆదివాసీలకు లక్షెట్టిపేటలో తీవ్ర ప్రతిఘటన జరిగింది. ఆదివాసీలు, అటవీ శాఖ అధికారులు కూడా గాయాలపాలయ్యారు. ఉత్కూర్ చౌరస్తాలో ఓ ఆదివాసీ మహిళకు ఫీట్స్ రావడంతో ఆసుపత్రికి తరలించారు. తాము ఎవరికీ ఇబ్బంది కలిగించలేదని కేవలం మాపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలనే ధోరణితో అధికారులను కలవడానికి వస్తే నిర్బంధించాలని చూడటంతోనే రోడ్డు పైకి వచ్చినట్లు ఆదివాసీలు వెల్లడించారు. కాగా, తమ విధులకు ఆటంకం కలిగించి తమ సిబ్బందిపై దాడి చేసినట్లు ఎఫ్ఆర్ఓ అనిత తెలిపారు. పలువురు అటవీ శాఖ అధికారులను గాయపర్చిన ఆదివాసీలపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

**ఎఫ్ఆర్ఓ అనిత అస్పష్ట వివరణ...**

ఆదివాసీల ఆరోపణలపై మీడియా అదనపు బాధ్యతలు చేపట్టిన లక్షెట్టిపేట ఎఫ్ఆర్ఓ అనితను వివరణ కోరగా తనకు ఏం తెలియదని, ఇప్పుడే వచ్చానని, ఆ సంఘటన వివరాలు తాళ్ళపేట్‌రేంజ్ అధికారి చెబుతారని దాట వేశారు. లక్షెట్టిపేట పరిధిలో సంఘటన జరిగితే తాళ్లపేట్ అటవీ అధికారిని వివరాలు అడగాలని మీడియాను తప్పుదోవ పట్టించినట్లు ఎఫ్ఆర్ఓ వైఖరి స్పష్టం చేస్తోంది.



## గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

**మంచిర్యాల, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారు, ఆసక్తి ఉన్నవారు ఈనెల లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## 14న ఆదివాసీ భారీ ర్యాలీ

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

14న మారేగాం నుంచి గాదిగూడ మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బుధవారం ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ సంతోష్ ప్రకటనలో తెలిపారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండుతో ఉదయం ర్యాలీ కొనసాగనుంది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసీ పెద్దలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

## కళాశాలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

**ముథోల్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

తాండూరు మండల కేంద్రంలో జూనియర్ కళాశాలతో పాటు ప్రభుత్వ పాఠశాలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో మౌలిక సదుపాయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు ఇప్పటినుండే విద్యార్థులను సన్నద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్సిఓ

**నిర్మల్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఉమ్మడి జిల్లాకు చెందిన ఆర్సిఓ శ్రీధర్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ జ్ఞానం అనేది విద్యార్థుల తెలివికి పదును పెట్టి, వారిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఖానాపూర్ ప్రిన్సిపాల్ సంతోష్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పీఎం కిసాన్ యోజన పథకాన్ని రైతులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలి



**కుభీర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న పీఎం కిసాన్ యోజన, రైతు భరోసా పథకాలు మండలంలోని రైతులందరికీ వర్తించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏవో సారిక రావుకు రైతులు బుధవారం వినతి పత్రం అందజేశారు. గిరిజన రైతు నాయకులు పండిట్ జాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలంలోని వందలాది మందికి పీఎం కిసాన్ తోపాటు రైతు భరోసా పథకాలు వర్తించకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో ఈ పథకాలు వర్తించని రైతుల జాబితాను గ్రామాల వారీగా తయారుచేసి రైతులను చేర్చాలని డిమాండ్ చేశారు. కేవైసీ అవసరమున్న రైతుల దగ్గర ఆధార్ పట్టా పాస్ పుస్తకాలు తీసుకొని ఏఈవోలు పూర్తి చేయించి తద్వారా పథకాలు వర్తించేలా చూడాలని కోరారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి రైతులందరికీ పీఎం కిసాన్, రైతు భరోసా పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ

**ఒకరిపై ఒకరు పిడి గుద్దులు**

**ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణ**

**బోథ్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదిక వద్ద బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, పోలీసులు, అధికారుల సమక్షంలోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ ఉద్రిక్త వాతావరణానికి దారి తీసింది. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదికలో బోథ్, సోనాల మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బోథ్ ఏమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ నేత అయిన బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ ప్రోటో కాల్ లేనివారిని స్టేజ్ పైన ఎలా కూర్చో పెడతారని అధికారులను అడగడంతో అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ నీకు ప్రోటోకాల్ ఉందా..? అని అడగడంతో వివాదం రాజుకుంది. కొంతమంది బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు పిడి గుద్దులు గుద్దుకోవడంతో కల్యాణ లక్ష్మీ చెక్కుల కోసం వచ్చిన లబ్దిదారులు ఏమీ జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు. స్థానిక పోలీసులు గొడవ పడుతున్న నాయకులను నిలువరించే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. గొడవ జరుగుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి ఆడే గజేందర్ రైతు వేదిక వద్దకు చేరుకుని అధికారులు ప్రోటోకాల్ ఎందుకు పాటించడం లేదని వారి అనుచరులపై దాడులు చేసిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని ధర్నా చేశారు. స్థానిక ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మీ చెక్కుల కార్యక్రమాన్ని ముగించుకుని బయటకు వెళ్లే సందర్భంలో ఓ కాంగ్రెస్ నాయకుడి కారు అడ్డుగా ఉండడంతో వివాదం మళ్లీ మొదలయింది. స్థానిక పోలీసులు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడం తో ఘటనా స్థలానికి డీఎస్పీ జీవన్ రెడ్డి చేరుకుని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆడే గజేందర్ తో మాట్లాడి గొడవను సద్దుమణిగించి అక్కడ ఉన్న నాయకులను, కార్యకర్తల ను పంపించి వేశారు. ఘటన స్థలానికి ఇచ్చోడ, బోథ్ సీఐలు, బజార్‌హత్నూర్, నేరడిగొండ, బోథ్ ఎస్సైలు, పోలీసులు ఘర్షణ వాతావరణాన్ని అదుపులోకి తీసుకువచ్చారు.

## మత్స్యకారుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ

**భీమారం, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

మత్స్యకార సంఘాలు, మత్స్యకారుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం గొల్లవాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం 100 శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, కుంటలలో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని తెలిపారు. చేపలు తినడం ద్వారా శరీరానికి కావలసిన ప్రోటీన్స్ అందుతాయని, ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని, భీమారం మండలంలో మత్స్యకార సొసైటీ కొరకు భవనం నిర్మించడం జరిగిందని తెలిపారు. ఫిష్ మార్కెట్, విద్యుత్ లైన్స్ ఏర్పాటు, చెరువు పూడికతీత, చెరువులో చెట్ల తొలగింపు అంశాలు మంత్రి దృష్టికి తీసుకురాగా



సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ఐక్యతా ర్యాలీ

**ఉక్కు మనిషి స్ఫూర్తితో ఐక్యతకు పునరంకితమవుదాం**
**సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో ఐకత్యా ర్యాలీ**

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
దేశ ఐక్యత, ఏకతా, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ఆదిలాబాద్ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'మై భారత్' సంస్థ సమన్వయంతో ఉదయం ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రెవెన్యూ గార్డెన్స్ వరకు 'ఐక్యతా మార్చ్' పాదయాత్రగా నిర్వహించారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వందేమాతరం, జైహింద్ నినాదాలతో నగరమంతా



మార్మోగింది. దేశ ఐక్యతకు అంకితభావంతో యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించారు. అనంతరం రెవెన్యూ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశాన్ని పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ యువత దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. పటేల్ కల దేశం ఐక్యంగా, శక్తివంతంగా ఉండటం, దాన్ని నెరవేర్చడం మన అందరి బాధ్యత అన్నారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయి. యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం. ఆ



యన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను, అధికారులను శాలువా, జ్ఞాపకలలో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థుల దేశభక్తి నృత్యాలు అందర్నీ అలరించాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేసిన యూనిటీ మార్చ్ సెల్ఫీ పాయింట్ దగ్గర ఫొటోలు దిగారు. సంతకాలు చేశారు. కార్యక్రమ సమన్వయకర్తగా జిల్లా ఇన్‌ఛార్జి యువజన అధికారి శైలి బెల్లాల్, డీపీఆర్ఓ విష్ణు వర్ధన్, డి.వై.యస్.ఓ శ్రీనివాస్ సమన్వయం వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి

**అదనపు కలెక్టర్ డేవిడ్**



**రెబ్బెన, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
రైతుల సంక్షేమంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండలంలోని నారాయణపూర్, కొమురవెల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు స్థలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లకు 40 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, తూకం యంత్రాలు, ప్యాడీక్లీనర్లు, ట్యాబ్‌లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల కోసం తాగునీరు, నీడ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిబ్బందికి సూచించామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.



కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.




# రైతులకు రుణ సదుపాయాలపై సమావేశం

**లోకేశ్వరం, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సంయుక్త బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అనుసంధాన కార్యకలాపాలపై చర్చించినట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఎల్డిఎం రామ్ గోపాల్ మాట్లాడుతూ... కిసాన్ క్రెడిట్ కార్డు, రైతులకు రుణాలు, మత్స్య సంపత్తి,డైరీ ఫార్మ్ రుణాలు తోపాటు బ్యాంకులు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతతో అభివృద్ధి పథంలో ముందుకెళ్లవచ్చన్నారు. గ్రామస్థాయిలో ఫైనాన్షియల్ లెటర్స్ క్యాంపు నిర్వహించి ప్రజల్లో బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు బ్యాంక్ శాఖల పురోగతి,రుణ పంపిణీ, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులను సమావేశంలో సమీక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫిషరీస్ అధికారులు, ఎంపీడీవో, విజయ డైరీ సిబ్బంది దండే రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.



# 14న పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**నిర్మల్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**



జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో ఈనెల 14న ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావే శాలను నిర్వహించాలని జిల్లా విద్యాధికారి భోజన్న ఇవాళ తెలిపారు. ఈ సమావేశానికి సంబంధించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రుల కు ఆహ్వాన పత్రాలను అందజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై సమావేశం నిర్వ హించే విద్యార్థుల ప్రగతిని వారికి వివరించాలన్నారు.

## అడెల్లి పోచమ్మ ఆలయ డైరెక్టర్‌కు
# మా అమ్మ నాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

**లోకేశ్వరం, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
మండలం ధర్మోర గ్రామంలో మామిడి నారాయణరెడ్డి నివాసంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ ఆలయ నూతన కమిటీ డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన మా గ్రామవాసి మామిడి నారాయణ రెడ్డి ని మంగళవారం దర్మోర గ్రామంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు మాట్లాడుతూ.. అడెల్లి పోచమ్మ తల్లి దయతో.మును ముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని అడెల్లి పోచమ్మ తల్లి సేవ చేసే భాగ్యం మా గ్రామ వాసి మామిడి నారాయణరెడ్డి మా గ్రామానికి



చేసిన సేవలు చాలా ఉన్నాయని రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అభివృద్ధి దిశలో తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ సీనియర్ నాయకడు ప్రకాష్,లచ్చా రెడ్డి,ప్రవీణ్ రెడ్డి గారు శ్రీనివాస్ గౌడ్, మునీరుద్దీన్, సాయినాథ్ గౌడ్, మెడికల్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడిగా నాగభూషణ్

**కుభీర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడిగా నాంపల్లి నాగభూషణ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఆ సంఘ భవనంలో జరిగిన రాష్ట్ర 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో నిర్వహించిన ఎన్నికలలో నిర్మల్ జిల్లా కుభీర్ మండలం నిగ్వా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నాంపల్లి నాగభూషణ్ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సీపీఎస్ రద్దు, రిటైర్డ్ ఉపాధ్యాయుల బకాయిలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తి నాగోరావ్, గాడేకర్ పవన్, ఉపాధ్యాయులు నాగభూషణ్‌కు అభినందనలు తెలిపారు.





### కానిస్టేబుల్ కుటుంబాన్ని
## పరామర్శించిన ఎమ్మెల్యే

**నార్నూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండలంలోని మాన్కపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ మెస్రం మాధవరావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం సాయంత్రం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీటీసీని పరామర్శించిన
## మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్



**జైనూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండలంలోని రామునాయక్ తాండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాథోడ్ రమేష్ ను బుధవారం జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేసి విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీటీసీ స్వగృహానికి వెళ్ళి ఆరోగ్య యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మనో ధైర్యం కోల్పోకుండా వైద్యుల సూచనలు తూచ తప్పక పాటిస్తూ మందులు వేసుకోవాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ యాదవ్, నాయకులు మెస్రం అంబాజీ, పెందుర్ ప్రకాష్, సుద్దాల శ్రీనివాస్, జాదవ్ ధర్మసింగ్, పాత్రికేయుడు కాంబ్లె అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

### తండ్రి మరణానికి కారణమైన
## కుమారుడికి ఏడేళ్ల జైలు

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
తండ్రి మరణానికి కారణమైన ఓ కుమారుడికి ఏడేళ్లు జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ ఆదిలాబాద్ జిల్లా కోర్టు బుధవారం తీర్పును వెలువరించింది. లైజన్ అధికారి గంగాసింగ్ తెలిపిన వివరాల మేరకు.. ఉట్నూర్ మండలం రాజన్నగూడకు చెందిన గడ్డం భూమన్నకు 2024లో రైతుబంధు డబ్బులు అందాయి. ఆ డబ్బులు ఇవ్వాలని అతని కుమారుడు గడ్డం భగవాన్ ఒత్తిడి తీసుకురాగా.. అందుకు తండ్రి నిరాకరించాడు. దీంతో 2024 సెప్టెంబర్ 13న గడ్డం భగవాన్ తన తండ్రి గడ్డం భూమన్న తలపై ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపరిచాడు. రిమ్స్ చేరిన బాధితుడు చికిత్స పొందుతూ రెండు రోజుల తర్వాత మృతి చెందాడు. ఉట్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జి షీటును కోర్టుకు అందించారు. ఈ కేసులో లైజన్ అధికారి ఎం.గంగాసింగ్, కోర్టు డ్యూటీ పోలీసు అధికారి సీహెచ్ నరేందర్ ప్రవేశ పెట్టిన 23 మంది సాక్షులను పీపీ ఏఏ రహీం విచారించి నేరాన్ని రుజువు చేశారు. దీంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు ఈ మేరకు శిక్షను ఖరారు చేశారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

# ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్యే






**ఉట్నూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి ఆకస్మికంగా తనఖీ చేసి రోగుల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో కలిసి అన్ని వార్డులను తిరుగుతూ పరిశీలించారు. ఔట్ డేటెడ్ మందులను గుర్తించి వాటిని రోగులకు ఇవ్వకుండా, జాగ్రత్తలు పాటించాలని వైద్యులకు సూచించారు.

### బిడ్డకు జన్మనిచ్చి తల్లి మృతి
## నిమిషాల వ్యవధిలోనే పసికందు మరణం

**కాసిపేట, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
గర్భిణిగా ఉన్న ఆ తల్లి ఎంతో ఆశతో తనకు మరో రెండు నెలల్లో కూతురో, కుమారుడో పుడుతారని ఆనందంతో ఉన్న సమయంలో ఆమె కల నెరవేరకుండా బిడ్డకు జన్మనిచ్చి తనువు చాలించింది. కొద్ది నిమిషాల్లోనే మగ శిశువు మృతి చెందడం కుటుంబంలో తీరని విషాదం నింపింది. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సామగూడకు గ్రామానికి చెందిన కుడిమేత అనురాధ సోనాపూర్ అంగన్‌వాడీలో ఆయాగా పనిచేస్తుంది. ఆమెకు తొమ్మిది ఏళ్ల క్రితం సోనాపూర్‌కు చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ లక్ష్మణ్‌తో వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. భర్త సీఆర్పీఎఫ్ జవాన్ కావడంతో విధులకు వెళ్లడంతో సామగూడలోని ఆమె తల్లి ఇంట్లో ఉంటుంది. ఏడు నెలల గర్భవతైన అనురాధకు బుధవారం తెల్లవారుజామున అనారోగ్య సమస్య తలెత్తడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో



వైద్యం అందిస్తుండగా ఫిట్స్ రావడంతో పాటు రక్తం తక్కువగా ఉండడంతో పరిస్థితి విషమంగా మారింది. ఈ సమయంలో వైద్యులు వైద్యం అందించి కడుపులోని మగ శిశువును బయటకు తీశారు. అనంతరం అనురాధ మృతి చెందగా, కొద్ది సేపటికే శిశువు సైతం మృతి చెందడంతో కుటుంబంలో విషాధచాయలు నెలకొన్నాయి.



### సత్యదేవుడి సన్నిధిలో
## సామూహిక వ్రతాలు

**దండేపల్లి, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలం శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో భక్తులతో కార్తీక సందడి నెలకొంది.. ఉదయం నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజల నడుమ గోదావరి నదిలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకొని సత్యదేవుడిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు కుటుంబ సమేతంగా శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను నోముకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రావి చెట్టు, ప్రధానలయ ఎదుట గల ధ్వంజస్తంబం వద్ద ఉసిరికాయలతో కార్తీక దీపాలు వెలిగించి భక్తి ప్రవత్తులు చాటుకున్నారు.

ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలి

### ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌ను
## తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్

**ఇచ్చోడ, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
వార్షిక తనిఖీలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను బుధవారం పరిసరాలను ఎస్పీ అఖిల్ మహాజన్ క్షుణంగా పరిశీలించారు. పోలీసులతో పరేడ్ నిర్వహించి వారి విధులు, తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలన్నారు. గ్రామీణ పోలీస్ వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామీణ ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహనా కల్పించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌లోని రికార్డ్‌లు క్షుణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్, సీఐ రాజు, ఎస్సై పురుషోత్తం పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**జైనూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పరంగా మారుమూల గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ అన్నారు. మండలంలోని ఆశపెల్లి గ్రామాన్ని చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావ్ బుధవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యల్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద నిర్మించిన మురుగుకాలువలు, సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. పనులు త్వరగా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం డబ్బులు అకౌంట్లలో వేస్తుం దన్నారు. అంతకు ముందు అనారోగ్యంతో బాధ పడుతున్న మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్‌ను చైర్మన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, వైస్ ఎంపీపీ పెందుర్ ప్రకాష్, మాజీ సర్పంచులు రాథోడ్ సవితబాయి, జాదవ్ ధురిబాయి, నాయకులు అంబాజీరావ్, రాందాస్, జాదవ్ ధరంసింగ్, శ్రీనివాస్, ఫీల్డ్ ఆసిస్టేంట్ జల్పతరావ్, కాంబ్లే ధమ్మపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. తాజాగా మరో సైబర్ నేరగాడిని అరెస్ట్ చేసినట్టు తన కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. 2025 జూన్ 24 నుంచి వాట్సాప్ ఆన్ లైన్ లింక్ పంపి రూ.1లక్ష66వేలు సైబర్ నేరగాళ్లు కాజేసినట్టు ఆసిఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీఫోర్ సి బృందానికి బాధితుడి డబ్బులు లావాదేవీలు జరిగిన బ్యాంకు అకౌంట్ ద్వారా గుజరాత్ రాష్ట్రానికి చెందిన పంకజ్ లాలజీ భాయ్, శైలేష్ సల్లు భాయ్ లను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. తాజాగా బుధవారం ఈ కేసులో గుజరాత్ కు చెందిన సైబర్ నేరస్తుడు మిథుల్ భాయ్ ను అరెస్టు చేసినట్లు



ఎస్పీ వెల్లడించారు. సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అనవసరమైన లింకులు, ఉచిత ప్రకటనలు, ఉద్యోగం పేరిట వచ్చే ఫోన్ కాల్ జనాలు స్పందించి నష్టపోవొద్దని హెచ్చరించారు.



### న్యూఢిల్లీ బాంబ్ బ్లాస్ట్‌తో
## జిల్లా పోలీసుల అప్రమత్తం

**ఆసిఫాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

న్యూఢిల్లీ ఎర్రకోటలో బాంబ్ బ్లాస్ట్ దేశాన్ని వణికించింది. దీంతో బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ పోలీస్ అధికారులు అలర్ట్ అయ్యారు. ఆసిఫాబాద్ పట్టణంలో భద్రతా తనిఖీలు కఠినం చేశారు. డాగ్ స్క్వాడ్లు జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్ స్టాండ్, కలెక్టరేట్ వంటి రద్దీగా ఉండే ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. సీసీటీవీ నిఘా బలోపేతం చేసి ప్రయాణీకులు అనుమానాస్పద వస్తువులు గమనిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రయాణికులకు కోరారు.

## ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి కొనాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

తేమ పరీక్ష లేకుండా ఎకరానికి కనీసం 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ వేంకటేశ్ దోత్రేకు బుధవారం రైతు సంఘం అధ్యక్షుడు మారుతీ పటేల్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు ప్రణయ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సీసీఐ నిబంధనలను సడలించి, కిసాన్ కపాస్ యాప్ రద్దు చేసి కొనుగోలు జరపాలన్నారు.

## సామాజిక సేవ అభినందనీయం



**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

సామాజిక సేవలో పలువురు దాతలు ముందుకు రావటం అభినందనీయమని ఆర్లి(టీ) గ్రామస్తులు పేర్కొన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని ఆర్లి(టీ) గ్రామస్తులకు మున్నూరు కాపు మిత్ర సేవా సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత నాలుగైదు రోజులుగా చలి తీవ్రత పెరిగినందున తమవంతుగా గ్రామస్తులకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

## ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

**నిర్మల్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని బంగాళపేట్ శివారులో ఉన్న గుట్టపై బుధవారం సారంగాపూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన వంశీధర్(34) అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. ఇంటి నుండి కూలి పనులకు వెళ్లిన ఆయన ఇంటికి రాకపోవడంతో పోలీసులకు మిస్సింగ్ కేసు కింద ఫిర్యాదు రాగా, పశువుల కాపరులకు మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.

### లైంగిక దాడి కేసులో ఇద్దరు
## నిందితులకు 20 ఏళ్ల జైలు

**ఖానాపూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్‌లో 2017 సంవత్సరంలో లైంగిక దాడికి పాలుపాడిన ఇద్దరు నిందితులకు బుధవారం నిర్మల్ కోర్టు 20 ఏళ్ళ జైలు శిక్ష విధించినట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు. మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన స్నేహితుని భార్యను అపహరించి లైంగిక దాడి చేసిన ఇద్దరు నేరస్తులకి జైలు శిక్ష విధిస్తూ నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీవాణి తీర్పు ఇచ్చారు. ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంచెపు గంగాధర్ తమ మిత్రుని భార్యపై లైంగిక దాడికి పాల్పడడంతో ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిందితులైన ఇద్దరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి రూ.5,000/- చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా: జి.జానకి షర్మిల మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని పేర్కొన్నారు. నిర్మల్ పోలీసులు,



ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ.. న్యాయ నిరూపణ జరిపి శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు. నిందితుడి శిక్ష పడడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు మరియు విచారణ అధికారులు ఏ.అశోక్, డ్యూటీ ఆఫీసర్స్ అయిన ఏఎస్ఐ డల్లు సింగ్, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, కానిస్టేబుల్ రాజ శేఖర్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## చలి తీవ్రత.. ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

ఈనెల 19 వరకు తీవ్ర చలి పరిస్థితులు నెలకొనున్నందున ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. వాతావరణ శాఖ విడుదల చేసిన మ్యాప్ ప్రకారం జిల్లాలో 9-12 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఉదయం, రాత్రి వేళల్లో చలి ఎక్కువగా ఉంటుందని, అనారోగ్యంతో ఉన్న వారు జాగ్రత్తలు పాటించాలన్నారు.



## కౌలు రైతులు పంట నమోదు పూర్తి చేసుకోవాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని కౌలు రైతులు, అలాగే డిజిటల్ సంతకం లేని భూములు, పీపి భూములు, పార్ట్-3 భూములు కలిగిన రైతులు కనీస మద్దత్తు ధరకు తమ పంటను విక్రయించే అవకాశాన్ని కోల్పోకుండా తక్షణమే పంట నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కౌలు పై ప్రత్తి పంట పండించిన రైతులు, తమ పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి నమోదు చేసుకోవా లంటే, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద తమ కౌలు వివరాలను నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియలో రైతులు కౌలు చీటీ, తమ స్వీయ వివరాలు, పట్టాదారు వివరాలు సమర్పించాలన్నారు. నమోదు సమయంలో పటాదారు మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీని వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం కౌలు ఒప్పంద పత్రం సమర్పించిన తర్వాత కౌలు పంట నమోదు పూర్తి అవుతుందని వివరించారు. నమోదైన రైతుల వివరాలు 'కపాస్ కిసాన్' యాప్‌తో అనుసంధానం అవుతాయని, ఆ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో ప్రత్తి పంటను కనీస మద్దత్తు ధరకు అమ్ముకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, డిజిటల్ సంతకం లేని భూములు, పీపీ భూములు, పార్ట్-3 భూములు కలిగిన రైతులు కూడా తమ మొక్కజొన్న, సోయాబీన్, ప్రత్తి పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మాలంటే, తమ పంట వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పనిసరిగా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్ముకోవాలి. దీనివల్ల వారికి సరైన మద్దత్తు ధరతో పాటు ప్రభుత్వ రక్షణ కూడా లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.




### టీఎస్ యుటిఎఫ్
## మండల కమిటీ ఎన్నిక

**బెజ్జూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండల టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు కోశాధికారి ఎమ్.మహేందర్ తెలిపారు. అధ్యక్షులుగా ఎస్ జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా పి.మహేష్, ఉపాధ్యక్షులుగా టీ.కమలాకర్, ఉపాధ్యక్షురాలుగా ఆర్.జ్యోతి, కోశాధికారిగా ఎం.మహేందర్‌లను జిల్లా ప్రధాన కార్యదర్శి ఉషన్న మరియు జిల్లా కార్యదర్శి మోహపతిరావు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించి, నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



**లక్షెట్టిపేట, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట మండలంలోని పోతపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎంఈవో శైలజ తనిఖీ చేశారు. బుధవారం ఆమె పాఠశాలను సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల బోధన తీరును కూడా ఆమె పర్యవేక్షించారు. విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన చేస్తే పాఠాలు త్వరగా అర్థమవుతాయని ఆమె అన్నారు. అనంతరం విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాలీ..
## మహిళకు గాయాలు

**మంచిర్యాల, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**


మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని ఎంసీసీ దగ్గర ద్విచక్ర వాహనాన్ని ట్రాలీ ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై నుంచి మహిళ రోడ్డుపై పడిపోవడంతో గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో స్థానికులు క్షతగాత్రురాలిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# స్ట్రాంగ్ వసూళ్లతో ధృవ్ విక్రమ్ సినిమా!



కోలీవుడ్ విలక్షణ నటుడు చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే "బైసన్". దర్శకుడు మారి సెల్వరాజ్ తెరకెక్కించిన రూరల్ అండ్ రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా ఇది. అయితే తమిళ్ లో మంచి హిట్ గా నిలిచింది ఈ సినిమా. రీమేక్ కాకుండా ధృవ్ ఈ సినిమాని మాత్రమే తన డెబ్యూ సినిమాగా భావించి రిలీజ్ చేసుకోగా ఈ సినిమాతో తాను 50 కోట్ల క్లబ్ లో కూడా చేరాడు.ఇక ఇప్పటికీ ఈ సినిమా సాలిడ్ వసూళ్లు రాబడుతూ కొనసాగుతుంది. మరీ సినిమా ఇప్పుడు 70 కోట్ల మార్క్ ని చేరుకోవడం విశేషం. దీనితో తన కెరీర్లో హైయెస్ట్ గ్రాసర్ గా ఈ సినిమా మరింత లెవెల్లో దూసుకెళ్తుంది. ఇక ఫైనల్ రన్ లో ఈ సినిమా ఎక్కడ వరకు వెళుతుందో చూడాలి. ఇక ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, రజిష విజయన్ లు హీరోయిన్స్ గా నటించగా సమీర్ నాయర్, దీపక్ సీగల్, పా రంజిత్, అదితి ఆనంద్ లు నిర్మాణం వహించారు.

# దూసుకెళ్తున్న 'ది గర్ల్‌ఫ్రెండ్'..



నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటించిన లేటెస్ట్ చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' ఇప్పటికే బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాను దర్శకుడు రాహుల్ రవీంద్రన్ డైరెక్ట్ చేయగా, ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి హీరోగా నటించాడు. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా యూత్‌ను ఆకట్టుకోవడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి రెస్పాన్స్‌తో దూసుకెళ్తోంది.ఇక ఈ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ ఏ విధంగా ఉందో బుక్ మై షోలో టికెట్ బుకింగ్స్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రానికి 5 రోజుల్లో బుక్ మై షోలో ఏకంగా 2,50,000 టికెట్ బుకింగ్స్ జరిగాయంటే ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఉన్నారో అర్థమవుతోంది.ఈ సినిమాలో రష్మిక పర్ఫార్మెన్స్‌కి ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ఇక ఈ సినిమాలో అను ఇమ్మాన్యుయెల్ మరో కీలక పాత్రలో నటించింది. ఈ సినిమాకు గీతా ఆర్ట్స్ బ్యానర్ పై ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి ప్రొడ్యూస్ చేశారు.

# గ్లోబ్ ట్రాటర్ కోసం గ్లోబల్ లెవెల్ ప్లానింగ్స్..




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా గ్లోబల్ దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న అవైటెడ్ సినిమా కోసం అందరికీ తెలిసిందే. భారీ హైప్ ని సొంతం చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతానికి గ్లోబ్ ట్రాటర్ గా అందరికీ రిజిస్టర్ అయ్యిపోయింది. ఇక ఈ సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్ కి ఈ నవంబర్ 15న గ్రాండ్ ఈవెంట్ ని చేస్తుండగా ఈ భారీ ఈవెంట్ కి గ్లోబల్ లెవెల్లో కూడా ప్లానింగ్స్ జరుగుతున్నాయి. ఆల్రెడీ ఈ ఈవెంట్ ని లైవ్ లో దుబాయ్ లో స్ట్రీమింగ్ కి తీసుకొస్తున్నట్టుగా నిర్మాణ సంస్థ శ్రీ దుర్గ ఆర్ట్స్ వారు నిర్మాణం ప్రకటించారు. దుబాయ్ లోని అల్ గురైర్ సెంటర్ స్టార్ సినిమాస్ లో లైవ్ స్ట్రీమ్ అది కూడా డాల్బీ సినిమాస్ వెర్షన్ లో ప్రదర్శితం కానున్నట్టు తెలిపారు. ఇక కేవలం ఒక లాంచ్ ఈవెంట్ కే ఈ రేంజ్ ప్లానింగ్ లు చేస్తున్నారంటే ఇక ముందు ముందు ఎలా ఉంటుందో చూడాల్సిందే.

# మీనాక్షి నిర్ణయం కరెక్టేనా?



సీనియర్ హీరోలకు హీరోయిన్ల ఎంపికన్నది డైరెక్టర్లకు ఎంత సమస్యగా మారిందో చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ లాంటి స్టార్ల వయసులు 60లు దాటడంతో? హీరోల ఎంపిక తలకు మించిన భారంగా మారింది. తప్పని పరిస్థితుల్లో పదే పదే పని చేసిన భామల్నే ఎంపిక చేయాల్సి వస్తోంది. కొత్త భామలు ట్రై చేద్దామంటే వయసు పరంగా సెట్ కారు అన్న కారణంతో డేర్ మేకర్స్ చేయలేకపోతున్నారు. సీనియర్లతో నటించడానికి వయసులో ఉన్న భామలు కూడా తొందరగా ముందుకు రావడం లేదు. నటించడానికి ఆసక్తి ఉన్న భామలకేమో అవకాశాలివ్వడానికి మేకర్స్ ముందుకురారు.అయితే తాజాగా మీనాక్షి చౌదరి మాత్రం సీనియర్లలో నటించడానికి తనకెలాంటి అభ్యంతరం లేదంటూ ముందుకొచ్చింది. అలా నటించడాన్ని తాను ఓ కొత్త జోనర్ గానే భావిస్తానంది. ఓ రకంగా మేకర్స్‌కు ఇది కాస్త ఊరటనిచ్చే విషయమే. 30 ఏళ్ల నాయికలెవరు? సీనియర్లతో అంటే ముందుకురారు. కానీ మీనాక్షి లాంటి ఫేమస్ అయిన నటి వచ్చిందంటే హర్షించదగ్గ విషయమే. ఆమె ఎలాంటి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకుంది? అన్నది పక్కన బెడితే? నటిగా మాత్రం పెద్దగా నిబంధనలు పెట్టుకోకుండానే పనిచేస్తుందని చెప్పొచ్చు.'లక్కీ భాస్కర్' చిత్రంలో అమ్మడు పిల్లల తల్లిగానూ నటించిన సంగతి తెలిసిందే. అలాగే `సంక్రాంతి వస్తున్నాం` సినిమాలో వెంకీ గాళ్ ఫ్రెండ్ పాత్రలోనూ అలరించింది. ఇలా మీనాక్షి వచ్చిన అవకాశాలు వదులుకోకుండా సద్వినియోగం చేసుకుంది. యంగ్ హీరోలే కావాలంటూ కూర్చోలేదు. మంచి అవకాశం...గొప్ప పాత్ర అనుకున్న ప్రతీ సినిమా చేసింది. మరి మీనాక్షి నిర్ణయాన్ని గౌరవించి ఎంత మంది సీనియర్ హీరోలతో అవకాశం కల్పిస్తారో చూడాలి. మీనాక్షి లాగే శ్రీలీల కూడా సీనియర్లకు సై అనేసింది. ఇప్పటికే రెండు సార్లు రవితేజకు జోడీగా నటించింది. `ధమాకా`లో ఓసారి..తాజాగా రిలీజ్ అయిన `మాస్ జాతర`తో రెండవ సారి రాజాతో షురూ చేసింది. తొలుత రవితేజకు కుమార్తెలా ఉందని..ఆయనకు జోడీగా ఏంటని విమర్శలొచ్చినప్పటికీ `మాస్ జాతర` రిలీజ్ సమయానికి మాత్రం ఆ విమర్శలన్నీ తొలగిపోయాయి. శ్రీలీల మాస్ అప్పీరియన్స్ తో మాస్ స్టార్ కి సరితూగిందనే ప్రశంస అందుకుంది. శ్రీలీల వయసు మీనాక్షి కంటే నాలుగేళ్లు తక్కువే. ప్రస్తుతం అమ్మడికి 24 ఏళ్లే. అయినా ఎక్కడా తగ్గేదేలే అంటోంది. అవకాశం వస్తే మరింత మంది సీనియర్ హీరోలకు జోడీగా నటించడానికి శ్రీలీల సిద్దమే. అలా మీనాక్షి, శ్రీలీల సీనియర్లకు ఓ ఆప్షన్ గా చూడొచ్చు.

# అందుకే వరుస సినిమాలు చేయలేదు..



సినిమా ఇండస్ట్రీలో వరుస అవకాశాలు రావడం అనేది అంత సులభం కాదు.. కొంతమందికి అదృష్టం వరించి వరుస అవకాశాలు వస్తే.. మరికొంతమంది ఎంత ప్రయత్నం చేసినా అవకాశాలు రాక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇంకొంతమంది కమర్షియల్ సినిమాలలో నటించడం ఇష్టం లేక కథకు ప్రాధాన్యతనిస్తూ.. సెలెక్టెడ్ గా పాత్రలు ఎంచుకుంటూ అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే ఈ విషయాలు తెలియక సినీ ప్రేక్షకులు మాత్రం ఎందుకో వారికి అవకాశాలు రావడం లేదు అంటూ చెవులు కొరుక్కుంటున్న విషయం తెలిసిందే.అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్.. ఇన్ని రోజులు సరైన సక్సెస్ కోసం ఎదురుచూసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ దుర్గా పాత్రలో అద్భుతంగా నటించి ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన తర్వాత టాక్సిక్ రిలేషన్స్ ఉన్న ఈ జనరేషన్లో ఇలాంటి ఒక ఫ్రెండ్ ఖచ్చితంగా ఉండాలి అని అటు అభిమానులు కూడా కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అంతలా ప్రతి ఒక్కరికి ఈ పాత్ర కనెక్ట్ అయిపోయింది. ఈ పాత్రతో అందరిని ఆకట్టుకుంది అను ఇమ్మానుయేల్.ఇదిలా ఉండగా ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కోసం హైదరాబాద్ వచ్చిన ఈమె ఇంటర్వ్యూలో పాల్గొని.. ఇన్ని రోజులు ఎందుకు సినిమాలకు దూరంగా ఉంది అనే విషయంపై ప్రస్తావిస్తూ.. "ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక, దీక్షిత్ జంటగా నటించారు. స్త్రీ దృక్కోణం నుండి ఈ కథ వెలువడింది. అమ్మాయిల గురించి మంచిగా చెప్పే సినిమా ఇది. దీనిని వాస్తవంగా వినిపించేలా నేనే డబ్బింగ్ కూడా చెప్పాను. ముఖ్యంగా థియేటర్లలో ఈ సినిమా చూస్తున్నప్పుడు కొన్ని సన్నివేశాలకు అబ్బాయిలు కూడా చెప్పట్లు కొట్టడం గమనించిన నాకు ఇది చాలా బాగా కనెక్ట్ అయ్యింది.నా గత చిత్రాల విషయానికి వస్తే.. నేను గడిచిన నా సినిమాల పట్ల ఇప్పటికీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాను. ఒక నటిగా ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఒక సంతృప్తి అనేది ఉండాలి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, నాగచైతన్య, అల్లు అర్జున్, కార్తి, నాని, శివ కార్తికేయన్ లాంటి పెద్ద స్టార్స్ తో నటించాను. కానీ నా కెరియర్లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడు అనిపిస్తోంది. ఎందుకంటే కమర్షియల్ చిత్రాలలో నటించడం వల్ల నటిగా నాకు ఎటువంటి సంతృప్తి లభించలేదు. నాలుగు డాన్స్ స్టెప్పులు వేయించి..



## అందెశ్రీ మరణం తీరని లోటు

**లోకేశ్వరం, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

ప్రజలనుమేల్కొల్పి ఉద్యమ తెలంగాణ సహజ కవి అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు ఆయన అకాల మరణం తెలంగాణ రాష్ట్ర తీవ్ర నష్టాన్ని చేకూర్చింది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జనని జయకేతనం అనే గీతాన్ని ఆయన రచించి చిరస్థాయిగా నిలిచిపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన రచించిన అనేకమైన గేయాలు రాష్ట్రప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయి. ప్రముఖంగా జన జాతరలు మన గీతం అయిన ఎగురాలి అంటూ అందెశ్రీ రచించిన గీతం యావత్తు తెలంగాణ వైపు నడిపించింది. రచనల రూపంలో రాష్ట్రం ఏర్పాటుకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది తమ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

## శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి



**తిర్యాణి, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

శ్రావణి కుటుంబానికి న్యాయం జరగాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపడుతున్న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకానంద్, కార్తీక్ కోరారు. బుధవారం తిర్యాణి మండలంలోని భీంజీగూడలో కరపత్రాలు విడుదల విడుదల చేశారు. కుల దురంకరణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యకుగురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని దోషులను త్వరగా శిక్షించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 22న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గంగు, బాలు, తరక్, గెడం రమేష్, తుమ్రా శ్యాం రావు పాల్గొన్నారు.

## మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

**దిలావర్‌పూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

వరి ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పించేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి అన్నారు. బుధవారం దిలావర్‌పూర్, నర్సాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రతి రైతు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లర్లకు పంపాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల రైతులు నాయకులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ చూపాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఎస్‌జీఎఫ్ యూ-19 బాలబాలికల ఎంపిక పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన డిఐఈ ఓ.బి రాందాస్, ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ దుర్గం మహేశ్వర్ అండర్-19 ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ బాబురావు మాట్లాడుతూ ఆటలు, చదువు పట్ల శ్రద్ధ చూపాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థులు నెట్ బాల్‌లో ప్రతిభ కనబరచాలన్నారు. ఉపాధ్యాయులు ఎం మల్లేష్, శ్రీ వర్ధన్ వివిధ కళాశాల నుండి వచ్చిన పిఈటి, పిడిలు తిరుపతి ఎన్ సుదీప్, మహేందర్, సాఫ్ట్ బేస్బాల్ సెక్రెటరీ గురువేందర్ నెట్ బాల్ కోచ్ ప్రణీత్ విద్యార్థులను అభినందించారు. వివిధ కళాశాల నుంచి 60 మంది విద్యార్థి, విద్యార్థినిలు హాజరయ్యారు. దానిలో ప్రతిభగల విద్యార్థులను బాలురను 12 బాలికలను 12 రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు ఈనెల 15 నుంచి 17వ తేదీ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్‌లోని జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఉమ్మడి అదిలాబాద్ పాల్గొంటుందని ఎస్‌జీఎఫ్ యూ సెక్రటరీ బాబురావు తెలిపారు.



# పెద్ద చెరువు పంచాయతీకి అప్పగించాలని వినతి

**ముథోల్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని చించాల గ్రామంలో పెద్ద చెరువును గ్రామ పంచాయతీకి అప్పగించాలని గ్రామస్థులు ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. చెరువు మత్స్యకార సొసైటీ నుండి మినయించాలని కోరారు. సొసైటీ పరిధిలో చెరువు ఉండడంతో ఆయకట్టు రైతులకు, ఇబ్బందులు ఎదురవుతున్నా యని, గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలిపారు. సొసైటీ నుండి చెరువును గ్రామపంచాయతీకి అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.





## ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సై గొల్లపల్లి అనూష

**జన్నారం, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

కాలాన్ని, ధనాన్ని వృథా చేసుకోవడం కంటే, సామంస్యంతో రాజీ మార్గమే అత్యుత్తమం. రాజీ మార్గమే రాజ మార్గం అని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను జన్నారం మండల పరిధిలోని పౌరులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ అనేది కేసుల పరిష్కారానికి ఒక అద్భుతమైన వేదిక అన్నారు. క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు, అలాగే కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి రాజీ పడుటకు అవకాశం ఉన్న కేసులను న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదుర్చుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా న్యాయం తక్కువ సమయంలో లభించడమే కాకుండా, ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదిరి, సంబంధాలు శాశ్వతంగా మెరుగు పడతాయన్నారు. న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ, ఖర్చు ఆదా అవుతుందని,అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉపకార వేతనాలను విడుదల చేయాలి




**నిర్మల్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించే పెండింగ్ ఉపకార వేతనాలను విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద నుంచి వివేకానంద చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి పెండింగ్ బకాయిలను విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా విద్యార్థులకు అందకపోవడంతో ఇబ్బందికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహేందర్, రమణ, కిరణ్ వెంకటేష్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతలకు 15 రోజుల జైలు, జరిమానా

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన భీంపూర్ మండలం గొల్లఘాట్‌కు చెందిన గెడం పరశురాం, గుంజాలకు చెందిన మడావి పోతుకు ఆదిలాబాద్ మొదటి శ్రేణి అదనపు న్యాయమూర్తి డాక్టర్ శివరాంప్రసాద్ 15 రోజుల సాధారణ జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధిస్తూ బుధవారం తీర్పును వెలువరించారు. లైజన్ అధికారి జి. పందరి తెలిపిన వివరాల మేరకు.. నిందితులు 2024 ఏప్రిల్ 19న గొల్లఘాట్ గ్రామ సమీపంలో గంజాయి విక్రయిస్తుండగా భీంపూర్ పీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 1.613 కిలోల ఎండు గంజాయి గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసులో పీపీ సంజయ్ కుమార్ వైరాగరె నేరాన్ని రుజువు చేయటంతో న్యాయమూర్తి ఈ విధంగా శిక్షను ఖరారు చేశారు. గంజాయి విక్రయదారులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

# నిరుపేదలకు నిత్యవసర సరుకుల అందజేత

**జన్నారం, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రోటిగూడ గ్రామంలోని శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో 18 మంది నిరుపేద కుటుంబాలకు సుమారుగా రూ.46,000/ వేల విలువైన నిత్యవసర సరుకుల ను పంపిణీ చేశామని, ఈ సేవా కార్యక్రమాన్ని సంస్థ ఫౌండర్ అండ్ అడ్మిన్ పాలాజీ శ్రీనివాస్, సేపురి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'శివశక్తి సంస్థ 2023 శివరాత్రి రోజు స్థాపించబడిందన్నారు. స్థాపననాటి నుంచి పేదవారి సమస్యలు, అవసరాలు కమిటీ దృష్టికి వచ్చినప్పుడల్లా వీలైనంత సహాయం అందిస్తూ, సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సురేష్, భూమరెడ్డి పాల్గొన్నారు.



## తేమశాతం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి

**ఆదిలాబాద్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన కాపాస్ కిసాన్ యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. రైతులకు కిసాన్ కాపాస్ యాప్‌పై కనీసం అవగాహన కల్పించలేదన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం పొచ్చర గ్రామంలో కౌలు రైతు ఎగిడే సురేష్ ఇంట్లో నిలువ ఉంచిన పత్తి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న బుధవారం రైతుని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని రైతుకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన కల్పించడంలో జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని, తేమ నిబంధనలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.







# గిరిజన విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి






## ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్

**ఉట్నూర్, నవంబర్ 12 (ప్రభాత సమాచారం)** గిరిజన విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురం భీం క్రీడా ప్రాంగణంలో గిరిజన విద్యార్థులకు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్,సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, , ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ జోనల్ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు క్రమశిక్షణతో పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. గెలుపు, ఓటములను సమానంగా పంచుకోవాలని, చదువుతో పాటు క్రీడారంగంలో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం లభిస్తాయని, స్నేహభావం పెంపొందుతుందని, నాయకత్వ లక్షణాలు అలవాడతాయని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఉట్నూర్ కేంద్రంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో క్రీడాకారులకు పూర్తి స్థాయిలో వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్రీడా పోటీలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు అని, క్రీడా నైపుణ్యంతో పాటు చదువులో ఎంతోమంది గిరిజన విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు. జోనల్ స్థాయిలో విద్యార్థులు రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలలో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జోనల్ స్తాయి క్రీడా పోటీలు

**విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఐటిడిఎ ఆద్వర్యంలో కేబీ కాంప్లెక్స్ లో నిర్వహించిన జోనల్ స్తాయి క్రీడా పోటీలు ముగిసాయి. విజేతలుగా నిలిచిన ప్లేయర్స్ నీ ఎమ్మెల్యే  అభినందించారు, బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వెనుకబడిన జిల్లా నుండి విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడుతూ ఎందరో క్రీడాకారులు విజేతలుగా నిలుస్తున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయిలో పోటీపడి విజయాలు సొంతం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ అధికారులు స్పోర్ట్స్ , ఆశ్రమ పాఠశాలల పీడీ లు, సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.















